సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం । 11 । జూలై । 2024 । పేజీలు : 8



భద్రకాళి దేవాలయంలో అంగ రంగ వైభవంగా శాకంబరీ నవరాత్ర మహోత్సవాలు



2 లో

# భూపాలపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం



## నెలాఖరు వరకు భూ సేకరణ పూర్తి చేయాలి

భూ సేకరణలో బాధితులకు చెల్లించే పరిహారం

మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలి

ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎన్హెచ్ఎఐ సభ్యులు అనిల్ చౌదరి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ ప్రావీణ్య, సిపి అంబర్ కిషోర్ ఝా, డిఎఫ్ఓ లావణ్య

2 లో



భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 10 మేజర్ న్యూస్....

ఇంటి ఆడబిడ్డగా గెలిపించి ఆశీర్వదించారనినన్ను గెలిపించిన ప్రతి ఒక్కరి రుణం తీర్చుకుంటానని వరంగల్ పార్లమెంటు ఎంపీ కడియం కావ్య అన్నారు.బుధవారం భూపాలపల్లి కుందూరుపల్లిలోని ఏ ఎస్ ఆర్ గార్డెన్స్ లో భూపాలపల్ల ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అధ్యక్షతన జరిగిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య విజయోత్సవ అభినందన సభ నిర్వహించారు.ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ మిగతా 2లో..

మీ ఇంటి ఆడబిడ్డగా గెలిపించి ఆశీర్వదించారు

నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరి రుణం తీర్చుకుంటా

ఎంపిగా గెలిచి మొదటి సారి మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది

నాన్న, కడియంను ఎమ్మెల్యే గండ్రను ఆదర్శంగా తీసుకుంటా

అభినందన సభలో ఎంపీ కడియం కావ్య

ఎమ్మెల్యే గండ్ర ఆధ్వర్యంలో ఘన సన్మానం

# బంగారు బోనమెత్తిన మంత్రి కొండా సురేఖ



కొండా దంపతుల స్వగ్రామం వంచనగిరిలో ఘనంగా బోనాల పండుగ

కొండా దంపతులకు ఘనస్వాగతం పలికిన అభిమానులు, కార్యకర్తలు

సర్వాంగ సుందరంగా ముస్తాబైన కోట మైసమ్మ ఆలయం

మంత్రి రాకతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

2 లో





భద్రకాళి దేవాలయంలో అంగ రంగ వైభవంగా

## శాకంబరీ నవ రాత్ర మహోత్సవాలు



హనుమకొండ, జూలై 10, మేజర్ న్యూస్: శ్రీ భద్రకాళి దేవస్థానంలో నిర్వహిస్తున్న శాకంబరి నవ రాత్ర మహోత్సవాలలో అంగ రంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. భద్రకాళి దేవాలయంలో నిర్వహిస్తున్న శాకంబరి నవరాత్ర మహోత్సవాలలో భాగంగా బుధవారం ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవతో ప్రారంభమై నిత్యాహ్నికం క్షీరాన్న నివేదన నీరాజన మంత్ర పుష్పములతో ముగిసింది. శాకంబరి నవ రాత్ర మహోత్సవాలలో భాగంగా అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బంగారు బోనమెత్తిన మంత్రి కొండా సురేఖ



గీసుగొండ జూలై 10 మేజర్ న్యూస్ (సూర్య): కోటగండి మైసమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా దేవాదాయ ,అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ సొంత గ్రామమైన వంచనగిరి గ్రామం నుండి బంగారు బోనంతో కోటగండి మైసమ్మ తల్లి వద్దకు పెద్ద సంఖ్యలో మహిళలతో కలసి వెళ్లి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు,కొండా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.కొండా దంపతులకు డప్పు చప్పుళ్లతో అభిమా నులు ,కార్యకర్తలు ఘనస్వాగతం పలికా రు. కొండా సుష్మిత పటేల్, నవీన్ రాజ్,బొల్లం శివ,కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# భూపాలపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

మొదటి పేజీ తరువాయి..

సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ లోక్ సభ ఎంపీగా గెలిచాక ఈ రోజు మీ అందరిని కలవడం చాలా ఆనందంగా ఉందన్నారు నా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు గండ్ర సత్యనారాయణ రావు ఒక కమిట్మెంట్ తో పని చేసే గొప్ప నాయకుడని అనతికాలంలోనే భూపాలపల్లి అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తుందని నియోజకవర్గానికి రైల్వే లైన్, కేంద్రీయ విద్యాలయం, భూపాలపల్లి - హైదరాబాద్ హైవేలో ఇండస్ట్రీయల్ కారిడార్, ఎకనామికల్ కారిడార్ తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని మా నాన్న కడియం శ్రీహరి ని, గండ్ర సత్యనారాయణ ను ఆదర్శంగా తీసుకొని నేను పనిచేస్తున్నాననిమీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించి నన్ను భారీ మెజారిటీతో గెలిపించారని ఆనందం వ్యక్తం చేశారు.లోకల్ బాడీ ఎన్నికల్లో మిమ్మల్ని గెలిపించుకునే బాధ్యత నాపై ఉందనిగ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పార్లమెంట్ సమావేశాల్లో నరేంద్ర మోడీలో ఓ నియంతను చూశానని పార్లమెంట్ సమావేశాల్లోమణిపూర్ లో జరిగిన ఘటనపై స్పందించలేదని మణిపూర్ భారత దేశంలో ఒక భాగం కాదన్నట్టుగా దానిపై ఒక్కరోజు కూడా నోరు ఎత్తలేదని కడియం కావ్య అన్నారుమణిపూర్ ఎంపీకి కూడా మాట్లాడే అవకాశం ఇవ్వలేదనిమోడీకి పేదలన్న, ఎస్సీలు ఎస్టీలు , ముస్లింలు,క్రిస్టియన్లు అంటే గిట్టదనిప్రధాని మోడీ భయపడుతూనే ప్రభుత్వాన్ని నడుపుతున్నారని ఆమె ఈసందర్భంగా అన్నారు నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటాం ఎమ్మెల్యే గండ్ర మీ అందరి ఆశీర్వాదంతో శాసనసభ ఎన్నికల్లో, సింగరేణి లోక్ సభ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామన్నారు. నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని మీ అందరి ఆశీర్వాదంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని మారుమూల ప్రాంతమైన భూపాలపల్లిని అభివృద్ధి చేయాలని ఎంపీ కడియం



కావ్య ను కోరుతున్నానని భూపాలపల్లికి కేంద్రం నుంచి రైల్వే లైన్, ఇండస్ట్రీయల్ కారిడార్ కోసం ఎంపీ కావ్యతో కలిసి కేంద్రంలో కొట్లాడుదామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పేదలకు ఉచిత కరెంట్, 500 కే వంట గ్యాస్ ను త్వరలో నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను అందించబోతున్నామని ఆగస్టు 15 లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయబోతున్నామని ప్రభుత్వం నుండి వచ్చే పెన్షన్లు ఇండ్లు ప్రభుత్వ పథకాలను నియోజకవర్గ ప్రజలకు నేరుగా అందిస్తామని ప్రతి కార్యకర్త రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలల్లో సైనికుల్లా పని చేయాలని గండ్ర పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం ఎంపీ కడియం కావ్యం ఎమ్మెల్యే గండ్ర ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు వివిధ మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# నెలాఖరు వరకు భూ సేకరణ పూర్తి చేయాలి

హనుమకొండ సూర్య ప్రతినిధి, జులై 10, మేజర్ న్యూస్: రహదారుల నిర్మాణానికి అవసరమైన భూసేకరణలో బాధితులకు చెల్లించే పరిహారం విషయంలో మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాదు నుండి సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎన్ హెచ్ ఎ ఐ మెంబర్ అనిల్ చౌదరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమా రి లతో కలిసి రీజనల్ రింగ్ రోడ్డు మంచిర్యాల ,వరంగల్ , ఖమ్మం , విజయవాడ కారిడార్ భూ సేకరణ పురోగతిపై ఎదురవుతున్న సమస్యలపై సంబంధిత జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. హనుమకొండ కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ప్రావీణ్య, డీఎఫ్ ఓ లావణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ శాశ్వతంగా భూములు కోల్పోవాల్సి వస్తున్నందున వారికి పరిహారం గరిష్ట స్థాయిలో ఉండే విధంగా చూడాలని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణంలో ఎదురవుతున్న వివిధ సమస్యలపై దృష్టి సారించి తక్షణం వాటిని పరిష్కారం అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెలాఖరులోగా పూర్తి వివరాలు తో పాటు ప్రతిపాదనలను సమర్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మంచిర్యాల- వరంగల్ -ఖమ్మం -విజయవాడ కారిడార్



హనుమకొండ జిల్లాలో 30 కిలోమీటర్లు ఉందని, 141 మందికి పాస్ అవార్డు చేశామని, ధరల వ్యత్యాసం వల్ల రైతుల భూమి ఇచ్చేందుకు రావడంలేదని తెలిపారు. ఆగస్టు రెండో వారాని కల్లా ఆర్బిట్రేషను ,స్ట్రక్చర్ పూర్తి చేస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## అయ్యా మా గోడు ఆలకించండి



వర్ధన్నపేట జూలై 10 (మేజర్ న్యూస్ సూర్య): వర్దన్నపేట మండలం లోని బండౌతపురం గ్రామపంచాయతీ పరిధి లోని బొబ్బిలి కోటకు చెందిన రైతులు పోలాల దగ్గరికి వెళ్లడానికి దారి లేకుండా పోయింది. ఉన్న దారిలో చెట్లు పెరగ డం వల్ల చాలా మంది రైతులు పొలాల వద్దకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు. సాగు చేయడానికి ఎంతో కష్టమవుతుంది. ఊరు చుట్టూ తిరిగి వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని అంటున్నారు .రైతు లు వెంకట్ రెడ్డి, దీపక్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రేక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి మాది ఊరు చుట్టూ తిరిగి వెళ్లాలంటే సమయానికి సాగు చేయలేకపోతున్నామన్నారు.గత ఐదు సంవత్సరాల క్రితం ఉపాధి హామీ పథకంలో రోడ్డు వేశారు.మళ్లీ అప్పటినుండి ఇప్పటివరకు ఆ రహదారిని ఎవరూ పట్టించుకోవడం లేదని , గత ప్రభుత్వములో ఎన్నిసార్లు పిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వమైనా మా గోడు విని ఆ రోడ్డుకు ప్రస్తుతం తాత్కాలిక మరమ్మతులు చేయించి మాకు దున్నుకోవడానికి పొలాల వద్దకు వెళ్లడానికి వీలుగా దారి మరమత్తు పనులు చేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యేలు దీనిపైన ప్రత్యేక దృష్టి పెట్టి రోడ్డు పనులు పూర్తి చేయాలని గ్రామ రైతులు కోరుతున్నారు.

## కొండ సోమక్క పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే



నర్సింహులపేట జూలై 10 సూర్య మేజర్ న్యూస్. కొండ సోమక్క పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్. బుధవారం ఉమ్మడి మండలంలోని దాట్ల గ్రామానికి చెందిన కొండ బుచ్చయ్య తల్లి కొండా సోమక్క గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు ఈరొజు తుది శ్వాస విడిచారు ఆమె భౌతికాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్. ఈ కార్యక్రమంలోమల్లయ్య, కృష్ణ, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లయన్ ఎర్నం శ్రీరాములు జన్మదిన వేడుకలు




కేసముద్రం,జూలై 10, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం లయన్స్ క్లబ్ ఫాస్ట్ జెడ్ సీ ఎర్నం శ్రీరాములు జన్మదిన వేడుకలు ఆయన స్వగ్రామమైన కోరు కొండ పల్లి గ్రామం లోని ఆంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి దేవాలయంలో పేదవారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షులు బెజ్జం ప్రేమ్ కుమార్ హాజరై మాట్లాడుతూ..లయన్ శ్రీరాములు సమాజానికి చేస్తున్న సేవలు మరువలేని వని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫాస్ట్ ట్రెజరర్ లయన్ చింతా కరుణాకర్, లయన్ మడిపెద్ది వెంకటేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు దూరంగా అల్లం బాలి రెడ్డి

### 2019 లో మరియపురం సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నిక

### బాలి రెడ్డి కృషితో మరియపురం

### గ్రామానికి రాష్ట్ర,దేశ స్థాయిలో గుర్తింపు

### ప్రస్తుత రాజకీయ పరిణామాలే కారణమా ?



గీసుగొండ జులై 10 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మరియపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ,ప్రజాసేవకులు, ప్రముఖ వ్యాపారవేత్త అల్లం బాలి రెడ్డి గత కొన్ని రోజులుగా రాజకీయాలకు దూరంగా ఉంటు న్నారు. ప్రస్తుతం రాజకీయంలో జరుగుతున్న మార్పులు, పరిస్థితు ల కారణమే దూరం గా ఉంటు న్నట్లు తెలుస్తుంది.టీడీపీ ప్రభుత్వ హయాంలో రాజకీయం లో చురుకుగా పాల్గొని పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారు.ఎమ్మెల్యే టికెట్ ఇస్తామని ఆశ చూపి అతనిమీద 'దయ' లేకుండా పక్కకు నెట్టారు.అప్పటి నుండి కొన్ని సంవత్సరాలు రాజకీయాలకు దూరంగా ఉన్నారు. లైఫ్ లో రాజకీయాలకు రావద్దని అనుకున్నారు.కొన్ని పరిస్థితుల కారణంగా 2019 లో మరియపురం గ్రామ ప్రజల సహకారంతో సర్పంచ్ గా ఏకగ్రీవంగా




ఎన్నికయ్యారు.పదవిలో ఉన్నని రోజులు గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేసి రాష్ట్ర, దేశ స్థాయిలో మరియపురం గ్రామానికి గుర్తింపు,పేరు తీసుకొచ్చారు.ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు.సొంత డబ్బుతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టారు. మరియపురం గ్రామానికి చెందిన ఆడపిల్లలకు సుకన్య యోజన స్కీం క్రింద సొంత డబ్బులతో వారికి డబ్బులు డిపాజిట్ చేశారు.కాగా ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొన్ని రోజుల నుండి బాలి రెడ్డి రాజకీయ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. రాజకీయంలో జరుగుతున్న మార్పులు, పరిస్థితుల కారణంగానే దూరంగా ఉంటున్నట్లు తెలుస్తుంది.తన కొడుకు ఆశయం కోసం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ రాజకీయాలకు మాత్రం దూరంగానే ఉంటారని తెలుస్తుంది.

# వసతులు లేని ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

కన్నాయిగూడెం, జులై10(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని సీఎస్ఐ ప్రైవేట్ పాఠశాలలో సరైన వసతులు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని భారతవిద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ ) కావేరి బైరేష్ అధ్యక్షతన సమావేశం కన్నాయిగూడెం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కొగిల బాలేశ్వర్ హాజరు అయి మాట్లాడుతూ కన్నాయిగూడెం మండలంలోని సీఎస్ఐ ప్రైవేట్ పాఠశాల ఇరుకుగా ఉండటం వలన విద్యార్థుల ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గ్రౌండ్ లో నీళ్లు నిలువ ఉండి విద్యార్థులు కింద పడుతున్నారని పాఠశాల యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఆటలు ఆడుకోవడానికి సరైన ఆట స్థలం లేక ఎక్కడ





ఆటలు ఆడుకోవాలో విద్యార్థులకు అర్థం కానీ పరిస్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు మరుగుదొడ్లు కూడా సక్రమంగా లేవని ఇలాంటి పాఠశాలపై మండల విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పత్రికా ప్రకటనలో ప్రశ్నించడం జరిగింది.తరగతి గదిలో ఫ్యాన్ కూడా లేకుండా విద్యార్థులను ఉక్కపోతతో విద్యాబోధన చేయడం చాలా బాధాకరం అన్నారు. సీఎస్ఐ పాఠశాల పైకప్పు సిమెంట్ రేకులు గాలికి లేచి విద్యార్థులపై పడే అవకాశం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రాణాలతో చలగాటం ఆడుతూ ధనార్జనే ద్యేయంగా విద్యార్థుల ప్రాణాలను గాలికి వదిలేసిన సీఎస్ఐ పాఠశాల యాజమాన్యంపై జిల్లా విద్యాశాఖ అధికారులు మరియు జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీలుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బైరేష్,బాలు, మందపల్లి, స్వామి, రవితేజ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఇస్సార్ ఖాన్ పుట్టినరోజు వేడుక

### పండ్లు, స్వీట్లు పంపిణీ చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

మంగపేట, జులై 10, సూర్య(మేజర్ న్యూస్):యూత్ కాంగ్రెస్ ములుగు నియోజక వర్గ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ఇస్సార్ ఖాన్ పుట్టినరోజు వేడుకను మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని వృద్ధాశ్రమ వృద్దులకు మరియు ప్రభుత్వ ఆస్పత్రిలోని రోగులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి ఈ వేడుక జరుపుకున్నారు. కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, మండల ప్రధానకార్యదర్శి చెట్టుపల్లి ముకుందాం, యువజన కాంగ్రెస్ నాయకులు కస్పా ముకుందం, ఎడ్ల నరేష్, మల్యాల నరేష్, గద్దల సాయి మద్దెల ప్రవీణ్, బోడ సతీష్, బేత వెంకటేష్, ఎల్పి కిరణ్ , కర్రీ సిద్దు, మూగల చంటి, కుమార్, మురళి తదితరులు పాల్గొన్నారు.





## పెదనాగారం పెద్ద చెరువు, ముత్యాలమ్మ చెరువు కట్టలకు భారీ పగుళ్లు

### పట్టింపు లేని ఐబి ఇరిగేషన్ అధికారులు



నర్సింహులపేట జులై 10 సూర్యా మేజర్ న్యూస్. పెద్ద నాగారం పెద్ద చెరువు,ముత్యాలమ్మ చెరువు కట్టలకు భారీ పగుళ్ళు, నెర్రెలు. పట్టింపు లేని ఐబి (ఇరిగేషన్) అధికారులు. మండలంలోని పెదనాగారం పెద్ద చెరువు, ముత్యాలమ్మ చెరువు కట్టలకు భారీ పగుళ్లు నెర్రెలు బాసిన ఏ అధికారి కన్నెత్తి చూడటం లేదని చెరువుల ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం సమీపించినప్పటికీ కట్టల మరమతు చెయ్యకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిస్తే కట్టలు తెగడం ఖాయమని ఇప్పటికైనా ఐబి (ఇరిగేషన్) అధికారులు పట్టించుకుని కట్టల మరమతులు చేయాలని రైతులు కోరారు. కట్టల మరమతులు చెయ్యకపోతే రైతులకు భారీ నష్టం జరుగుతుంద నిదీనికి కారణం అధికారులే అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ముత్యాలమ్మ చెరువు కట్ట పై తారు రోడ్డు విస్తరణ పనుల బాగంగా కట్టపైన రెండు వైపులా ఎత్తుగా మట్టి పోయడంతో కట్ట పైన వర్షం నీరు చేరి కట్టకు సగానికి పైగా బుంగ పడింది. ఈ చెరువు కింద అత్యధిక సాగు విస్తీర్ణం ఉన్నది కనుక పంచాయతీ రాజ్, ఐబి (ఇరిగేషన్ )మరియు రెవెన్యూ అధికారులు అప్రమత్తమై కట్టల మరమతులు పూర్తి చేయాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో కొమ్ము ఉపేందర్, బాణాల ప్రవీణ్, చలమల్ల వెంకన్న, కొమ్ము వీరభద్రం, ధనియాకుల వెంకన్న, చలమల్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. కోటి, 70 లక్షలతో ఊర చెరువు మరమ్మతులు పూర్తి

### చెరువు ఆయకట్టు పూర్తిస్థాయి సాగు

### కట్టతోపాటు మత్తడి గైడ్వాల్ నిర్మాణాలు పూర్తి చేశాం

### ఐబిసి ఈ విజయభాస్కర్

### చెరువు మరమ్మతు పనుల పరిశీలన



గణపురం జులై 10 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ధర్మరావుపేట ఊర చెరువు మరమ్మతు పనులు పూర్తయ్యాయని ఐబి సిఈ విజయభాస్కర్ అన్నారు. బుధవారం ఆయన చెరువు మరమ్మతు పనులు చివరి దశకు చేరగా పూర్తయిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం కురిసిన భారీ వర్షాల వల్ల ఊర చెరువుకు పలుచోట్ల గండ్లు పడి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని పంటలు కూడా పండని పరిస్థితిలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి రూ. కోటి 70 లక్షలతో మరమ్మతు పనులు చేపట్టడం జరిగిందన్నారు. గండ్ల పూడ్చివేతతో పాటు గైడ్ వాల్ నిర్మాణం నూతనంగా ఏర్పాటు చేసిన కట్టలకు రాళ్లతో తెట్టెను ఏర్పాటు చేయడంతో పాటు మత్తడి కి కూడా మరమ్మతులు పూర్తి చేయడం జరిగిందన్నారు. పనులు చివరి దశకు చేరాయని అందులో భాగంగానే పనులను పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ వ్యవసాయ సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని పూర్తిస్థాయి ఆయకట్టు సాగవుతుందని ఈ సందర్భంగా అన్నారు. ఆయన వెంట ఎస్సీ మోహన్ రావు ఈఈ వెంకటేశ్వర్లు డిఈఈ బసవ ప్రసాద్ గౌడ్, ఏఇ లు తదితరులు న్నారు.

# మృతురాలి కుటుంబానికి అండగా సమ్మి గౌడ్ ఫౌండేషన్

### రూ.3 వేల తో పాటు 50 కిలోల

### బియ్యం అందజేసిన సమ్మయ్య గౌడ్



కేసముద్రం,జూలై 10, మేజర్ న్యూస్ (సూర్య):మండలంలోని కోరుకొండ పల్లి గ్రామానికి చెందిన జిలకర సునీత-సురేష్ దంపతుల కూతురు అనురాధ ఇంటర్మీడియట్ లో ఫెయిల్ కావడంతో మనస్థాపం చెంది ఇటీవల ఆత్మహత్య చేసుకోగా విషయం తెలుసుకున్న సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ బుధవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.అనురాధ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మృతురాలి కుటుంబానికి రూ.3 వేలు ఆర్థిక సహాయం, 50 కిలోల బియ్యం అందజేశారు. అనంతరం సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ.. మృతురాలు అనురాధ చెల్లెలు సంధ్య,సౌమ్యలకు విద్యా సామాగ్రి ఇప్పిస్తానని, వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాసాడి బాలాజీ రెడ్డి, మూల భూలోక రెడ్డి మాట్లాడుతూ.. కోరుకొండపల్లి గ్రామంలో ఏ కుటుంబమైనా సరే ఆపదలో ఉన్నారని సమ్మయ్య గౌడ్ కు తెలియచేస్తే చాలు వెంటనే గ్రామానికి చేరుకొని ఆయా కుటుంబాలకు సహాయ సహకారాలు అందజేయడం ఆయన గొప్ప మనసుకు నిదర్శనమని అన్నారు. మాజీ సర్పంచ్ నాగెల్లి జ్యోతి శ్రీనివాస్,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు సట్ల శ్రీను మాట్లాడుతూ మన గ్రామంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందుతున్న సేవలు మాటల్లో చెప్పలేమని అన్నారు.ఈ సందర్భంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ..కోరుకొండ పల్లి గ్రామ ప్రజలు తనపై చూపిస్తున్న ఆదరాభిమానాలు మరువలేనివని,ఊపిరి ఉన్నంతవరకు ఆపదలో ఉన్న గ్రామ ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని,తనకు తోచిన ఆర్థిక సహాయం అందజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ గౌరవ సరదారులు సామల నరసయ్య,ఎర్రం శెట్టి అశోక్,గండి వీరేందర్, కొండేటి కళాధర్, కొత్తపల్లి చంద్రయ్య,మహంకాల సారయ్య, మాజీ ఎంపిటిసి వనం రామ నరసయ్య, గుండెల కొమరయ్య, నాగరాజు,కొమరుమల్లు, మందుల మధు, దూడయ్య,సేతు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# మన్నెగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో రెగ్యులర్ టీచర్లను నియమించాలి

### ఖిఊఐ జిల్లా కో - కన్వీనర్ - గుగులోతు సూర్య

### ప్రకాష జిల్లా కన్వీనింగ్ కమిటీ

### సభ్యులు గంధసిరి జ్యోతిబసు



డోర్నకల్ జూలై 10 మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వ విద్య రంగం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి రామారావును తక్షణమే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కో-కన్వీనర్ గుగులోతు సూర్య ప్రకాష్, జ్యోతి బసు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా బుధవారం మన్నెగూడెం గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు.వారు మాట్లాడుతూ మన్నెగూడెం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ కొరత తీవ్రంగా ఉందని, 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సబ్జెక్ట్ టీచర్లు లేరని, సబ్జెక్టు టీచర్లు లేకపోవడంతో ఎలా చదువుకోవాలని విద్యార్థులు మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు.

తాజాగా ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉన్నచోట తక్కువ టీచర్ పోస్టులను ఇచ్చి, తక్కువ విద్యార్థులు ఉన్నచోట ఎక్కువ టీచర్ పోస్టులను కేటాయించారని , దీని ద్వారా ఎక్కువ విద్యార్థులు ఉన్నచోట టీచర్ల కొరత ఏర్పడి విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకవైపు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని పత్రిక ప్రకటనలు, సమావేశాలు నిర్వహిస్తున్నా డి.ఈ.ఓ రామారావు ఆచరణలో మాత్రం విద్యా వ్యవస్థను తన వ్యక్తిగత స్వలాభం కోసం విద్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు.మన్నెగూడెం పాఠశాల చుట్టూ గిరిజన తండాలు వుండటంతో ప్రాథమిక పాఠశాల వున్న దానిని జడ్పీ ఉన్నత పాఠశాలగా అప్గ్రేడ్ చేశారు. ప్రస్తుతం 120 మంది విద్యార్థులు వున్న ఈ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం 12 మంది ఉపాధ్యాయులు వుండాల్సి వుండగా కేవలం 8 మంది మాత్రమే వున్నారని టీచర్ల సంఖ్య పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ పాఠశాల నుండి ఏ ఒక్క టీచర్ ను డిప్యూటేషన్ ఇవ్వకుండా,ఈ పాఠశాల కే రెగ్యులర్ టీచర్లను తో పాటు సబ్జెక్ట్ కొరత వున్న టీచర్లను తక్షణమే నియమించాలని డిమాండ్ చేశారు......లేని యెడల విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాజేష్, ఖన్నా,ప్రశాంత్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు ఫీవర్ సర్వే చేపట్టాలి



**అత్యవసర వైద్య సేవలు క్యాంపులు ఏర్పాటు చేయాలి**

**మహిళల ఆర్థికాభివృద్ధికి చర్యలు చేపట్టాలి**

**అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

భూపాలపల్లి రూరల్ జూలై 10,మేజర్ న్యూస్ సూర్య :సీజన్ వ్యాధుల నియంత్రణకు ఫీవర్ సర్వే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం నుంచి మనోహత్సవం, మహిళా శక్తి, ప్రజాపాలన మీ సేవ సహాయక కేంద్రాలు, పాఠశాల విద్యార్థులు స్కూల్ యూనిఫామ్స్, అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతు పనులు, సీజనల్ వ్యాధులు నియంత్రణ, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణ తదితర అంశాలపై పంచాయతీరాజ్, వైద్య, విద్య తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆయన సూచించారు. ఎక్కడైనా వ్యాధులు ప్రబలితేన తక్షణమే వైద్య క్యాంపులు నిర్వహించి వ్యాధులు నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ముఖ్యంగా నీళ్లు, ఆహార కల్తీ వల్ల డయేరియా వంటి వ్యాధులు ప్రబలుతాయని ప్రజలు జాగ్రత్తలు పాటించే విదంగా అవగాహన కల్పించాలని తెలిపారు. అన్ని సంక్షేమ హాస్టళ్లను ప్రత్యేక అధికారులు తనిఖీ చేసి పారిశుధ్యం ఆహార తనిఖీలు చేపట్టాలని పేర్కొన్నారు. మండల ప్రత్యేక అధికారులు విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేయాలని ఆయన పేర్కొన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ర్యాపిడ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు.



వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. కామెర్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు సురక్షితమైన ఆహారం, సురక్షిత మంచినీరు తీసుకోవాలన ఎక్కడైనా కామెర్ల ప్రబలితే వైద్యాధికారులు తక్షణమే వైద్య కేంద్రాలు నిర్వభించాలని పేర్కొన్నారు. ప్రతి శుక్రవారం ప్రతి కుటుంబం డ్రై డే నిర్వహించి పరిసరాలను పరిశుభ్రం చేయు విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. మండల స్థాయిలో ఎంపీడీవో, ఎంపీవో, ఎపిఓ, మండల.ప్రత్యేక అధికారులు సమావేశం నిర్వహించాలని స్పష్టం చేశారు. బర్త్ కంట్రోల్ రూముల్లో వైద్య సేవలు అందిస్తామని ఆయన సూచించారు. వన మహోత్సవంలో భాగంగా ప్రతి గ్రామపంచాయతీలో అవెన్యూ డ్రైవ్ చేపట్టాలని అన్నారు. మండల వారీగా కేటాయించిన మేర మొక్కలు నాటాలన్నారు. నాటిన ప్రతి మొక్కను జియో టాకింగ్ చేయాలని సూచించారు. మండలంలో ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని నూటికి నూరు శాతం మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించే విస్తరించే విధంగా గ్రీనరీగా తయారు చేయాలని అన్నారు. మండల స్థాయిలో ఎంపీడీవో ఎంపీఓ, ఏపీఓ, మండల స్పెషల్ ఆఫీసర్లతో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని పారామీటర్లు తయారు చేయాలని జడ్పి సిఈఓకు సూచించారు. మహిళా శక్తి కార్యక్రమం చాలా ప్రధానమైనదని రాష్ట్రప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మక చేపట్టిందని మహిళలను ధనవంతులకు చేసేందుకు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అత్యంత పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. వ్యాపారాల నిర్వహించి అభివృద్ధి చెందే విధంగా మండల, గ్రామస్థాయిలో. మహిళా సంఘాలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. మహిళలు తయారు చేసిన వస్తువులు ఏజెన్సీలకు మాల్స్ కు టై అప్ చేస్తామని అన్నారు. యూనిట్ల నిర్వహణలో అనుభవం ఉన్న మహిళలను ఎంపిక చేయాలని తద్వారా నిరంతరాయంగా యూనిట్లు నిర్వహణ ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాదించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలు పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులను మండల ప్రత్యేక అధికారులు తనిఖీ చేసి నివేదికలు అందజేయాలని ఆయన పేర్కొ న్నారు. ప్రతి ఎంపీడీవో కార్యాలయంలోనూ అలాగే భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన సహాయక కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్రజాపాలన సహాయ కేంద్రాల్లో ప్రజాపాలనలోవచ్చిన దర ఖాస్తుల్లో విద్యుత్, గాస్ దరఖాస్తుల్లో పొరపాట్లును సరిచేయడానికి అవకాశం ఉన్నందున గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో డిపిఓ నారాయణరావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిఆర్డిఓ నరేష్, జడ్పి సీఈవో విజయలక్ష్మి, పంచా యతీరాజ్ ఈ ఈ దిలీప్, విద్యాశాఖ అధికారి రాజేందర్, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు, వైద్యాధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, ఏపీఎంలు, ఏపీవోలు, ఈసీలు, టిఏలు తదితరులు పాల్గొన్నారు.

# నెలాఖరు వరకు భూ సేకరణ పూర్తి చేయాలి

**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**రహదారుల భూ సేకరణ పురోగతిపై జిల్లా కలెక్టర్**

**లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన**

**రాష్ట్ర ముఖ్యమంత్రి**

భూపాలపల్లి రూరల్ జులై 10,మేజర్ న్యూస్ సూర్య :జాతీయ రహదారుల నిర్మాణానికి ఈ నెలాఖరు వరకు భూ సేకరణ పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి జాతీయ రహదారులకు భూ సేకరణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రీజనల్ రింగ్ రోడ్డు ఎక్స్ ప్రెస్ వే ఉత్తర భాగం, మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ ఎన్.హెచ్ 163జి, ఆర్మూర్ -జగిత్యాల-మంచిర్యాల ఎన్.హెచ్ 63 నిర్మాణాలకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ పురోగతిపై సంబంధిత జిల్లా కలెక్టర్ లు, ఇతర ఉన్నతాధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించి పలు సూచనలు చేశారు.మంచిర్యాల-వరంగల్- ఖమ్మం-విజయవాడ ఎన్.హెచ్ 163జి జాతీయ రహదారి మన రాష్ట్రంలో



దాదాపు 334 కిలోమీటర్ల మేర ఉంటుందని, దీనికి సంబంధించి 1383 హెక్టార్ల భూ సేకరణ చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు 1284 హెక్టార్ల భూమికి అవార్డు పాస్ చేశామని, 415 హెక్టార్ల భూమి జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించడం జరిగిందని అధికారులు వివరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,ఎన్.హెచ్ 163జి పరిధిలో పెండింగ్ లో ఉన్న 99 హెక్టార్ల భూ సేకరణ ప్రక్రియ నెల రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని అన్నారు. భూ సేకరణ అవార్డు పాస్ చేసి భూ బదలాయింపు జరగని సంబంధిత రైతులు, భూ యజమానులతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. రైతులతో సమావేశం నిర్వహిం చి జాతీయ రహదారుల అధికారులను భాగస్వామ్యం చేయాలని, గత 6 నెలల కాలంలో భూ సేకరణ ప్రాంతాల్లో జరిగిన అత్యధిక విలువ లావా దేవీల డాక్యూమెంట్ లు ఆర్బిట్రేషన్ ద్వారా జారీ చేసి అవార్డులతో జత చేయాలని అన్నారు. భూ సేకరణ ప్రక్రియలో కలెక్టర్ లు నేరుగా రైతులతో చర్చించాలని, జాతీయ రహదారుల అథారిటీ ద్వారా మెరుగైన పరిహారం అందించేందుకు కృషి చేస్తున్నామని భరోసా కల్పించాలని అన్నారు. జాతీయ రహదారులనిర్మాణంలో కోల్పోతున్న అటవీ శాఖ భూములకు ప్రత్యామ్న యంగా సి ఏ భూములు గుర్తించి అటవీ శాఖకు అందచేయాలని, అవసర మైన అనుమతులు త్వరగా సాధించేందుకు అధికారులుసమన్వయంతో పని చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ టేకుమట్ల, మొగుళ్లపల్లి, చిట్యాల మండలాల్లో 25 కిమి మేర జాతీయ రహదారి నిర్మాణానికి 130.5




హెక్టార్ల భూ సేకరణ చేయాల్సి ఉందని తెలిపారు. భూ సేకరణకు పరిహారంతో రైతులు సంతృప్తి చెందక భూములు అప్పగించడం లేదని, రైతులతో సమావేశం నిర్వహించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. జాతీయ రహదారుల అధికారులను భాగస్వామ్యం చేస్తూ, సరైన ఆధారాలతో ఆర్బిట్రేషన్ అవార్డు పాస్ చేస్తామని, జూలై నెలాఖరు నాటికి ఆర్బిట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి సవరించిన అవార్డులు జారీ చేస్తామని, ఆర్బిట్రేషన్ ప్రకారం పరిహారం విడుదల చేసిన 10 రోజులలో భూమి జాతీయ రహదారుల ఆథారిటికి అప్పగిస్తామని కలెక్టర్ తెలిపారు. పెండింగ్ ఉన్న భూ సేకరణ నెల రోజుల వ్యవధిలో పూర్తి చేస్తామని అన్నారు. సిరంచ నుండి మహాదేవపూర్ వరకు రహదారి నిర్మాణానికి అవసరమైన 20.909 హెక్టార్ల అటవీ భూమికి ప్రత్యామ్నయంగా సి ఏ భూమి కేటాయింపుకు రెవిన్యూ, అటవీ, జాతీయ రహదారుల ఇంజినీరింగ్ అధికారులు సంయుక్త సర్వే చేసి అటవీ శాఖకు అప్పగిస్తామని అన్నారు.ఈ సమావేశంలో అటవీ శాఖ అధికారి వసంత, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జాతీయ రహదారుల ఈ ఈ మనోహర్, ఆర్డిఓ మంగిలాల్, భూ సేకరణ విభాగం తహసీల్దార్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అశోక్ నగర్ మట్టికోటలో శివాలయం

### పురవస్తూశాఖ అధికారుల పరిశీలన
### జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు
### శివాలయం నిర్మించాలని గ్రామస్తులు వేడుకోలు



ఖానాపూరం జులై 10,మేజర్ సూర్య న్యూస్ : ఖానాపూరం మండలంలోని అశోక్ నగర్ గ్రామ శివారు సైనిక పాఠశాల దగ్గర ఉన్నటువంటి మట్టి కోటలో పురాతన శివాలయం ఆలయ పునర్నిణం చేయాలని లక్ష్యంగా సంబందించిన పూరవస్తూశాఖ అధికారులు అశోక్ నగర్ గ్రామస్తుడు జనగం ప్రవీణ్కుమార్ మట్టి కోట లో శివాలయం అభివృద్ధి గురుంచి ఏడి మల్లు నాయక్ సార్ తో మాట్లాడగా మల్లు నాయక్ సార్ చొరవతో బుధవారం రోజు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ డైరెక్టర్, మల్లు నాయక్, జిల్లా పర్యాటక అధికారి శివాజీ, చరిత్ర పరిశోదకులు అరవింద్ ఆర్య వారి బృందం ఆలయం యొక్క పరిస్థితిలను పరిశీలన చేసి జిల్లా కలెక్టర్ మేడం కి నివేదిక ఇస్తామని తదుపరి మేడం యొక్క ఆదేశాల తర్వాత ఆలయం నిర్మాణం ప్రారంభిస్తామని వారు తెలిపారు. గ్రామస్తుడు జనగం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కాకతీయ కాలం నాటి పురాతన శివాలయం పునర్నిర్మాణం చేసి మట్టికోటలో శివాలయం నిర్మిస్తే అశోక్ నగర్ దగ్గరలో పాఖల పర్యాటక కేంద్రం ఉన్నందున పాఖలతో పాటు అశోక్ నగర్ గ్రామం కూడ చాలా అభివృద్ధి బాటలో ఉంటుంది.అలాగే పర్యటకుల సందడి కూడా పెరుగుతుంది.అని అన్నారు. మళ్ళీ శివరాత్రి వరకు శివాలయం నిర్మించాలని అన్నారు. అలాగే





గత ప్రభుత్వం ఈ శివాలయం గురించి పట్టించుకోలేదు ఈ ప్రభుత్వం ఐనా పట్టించుకుంటూదా లేదా అనేది వేచి చూడాలి, దేవాదాయశాఖ మంత్రివర్యులు మన జిల్లానే కాబట్టి త్వరగా నిధులు మంజూరు చేసి శివాలయం నిర్మాణానికి తోడ్పాడాలని మంత్రివర్యులు సురేఖ మేడం ను నమస్కారించి కోరడం జరుగుతుంది.



## ఘనంగా ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ అసోసియేషన్ వార్షికోత్సవ వేడుకలు



భూపాలపల్లి, జూలై 10, మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ది కాకతీయఖని కోల్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంప నర్సింహారెడ్డి, గారపాటి చందు ముఖ్య అతిధులుగా పాల్గొని కేకు కట్ చేసి అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భముగా ఘనంగా ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవ వేడుకలు : భూపాలపల్లి, జూలై 10, మేజర్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ది కాకతీయఖని కోల్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ అసోసియేషన్ మొదటి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంప నర్సింహారెడ్డి, గారపాటి చందు ముఖ్య అతిధులుగా పాల్గొని కేకు కట్ చేసి అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భముగా అసోసియేషన్ అధ్యక్షులు మల్లోజు సతీష్ మాట్లాడుతూ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని తోటి ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ మిత్రుల సహకారంతో విజయవంతంగా సంవత్సర కాలం పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. అసోసియేషన్ బలోపేతానికి కృషి చేస్తూ తోటి వర్కర్స్ కష్ట సుఖాలలో పాలు పంచుకోవడమే అసోసియేషన్ యొక్క లక్ష్యమని ఈ సందర్భముగా అధ్యక్షులు సతీష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ బాడీ సభ్యులు, ట్రాన్స్ పోర్ట్ వర్కర్లు, అక్రమ్ ఖాన్ పాల్గొన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు మల్లోజు సతీష్ మాట్లాడుతూ అసోసియేషన్ ఏర్పాటు చేసుకొని తోటి ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ మిత్రుల సహకారంతో విజయవంతంగా సంవత్సర కాలం పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. అసోసియేషన్ బలోపేతానికి కృషి చేస్తూ తోటి వర్కర్స్ కష్ట సుఖాలలో పాలు పంచుకోవడమే అసోసియేషన్ యొక్క లక్ష్యమని ఈ సందర్భముగా అధ్యక్షులు సతీష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ బాడీ సభ్యులు, ట్రాన్స్ పోర్ట్ వర్కర్లు, అక్రమ్ ఖాన్ లు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

కేసముద్రం, జూలై 10, మేజర్ న్యూస్ (సూర్య): కార్మికుల డిమాండ్స్ డే పురస్కరించుకొని బుధవారం తమ న్యాయమైన డిమాండ్స్ ను పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్, గ్రామపంచాయతీ కార్మికులు,ఐకెపి వివో ఏలు, స్కావెంజర్స్, మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ..బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ ,కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలని,కార్మిక హక్కులను కాపాడేందుకు దేశవ్యాప్తంగా కార్మిక పోరాటాలు చేయాలని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని,నేషనల్ మానిటైజేషన్ పైపులైను రద్దు చేయాలని, కార్మికులందరికీ కనీస వేతనం నెలకు రూ.26 చెల్లించాలని,అంగన్వాడి టీచర్స్ కు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.2 లక్షలు, ఆయాలకు లక్ష ఇవ్వాలని, ప్రతి కార్మికుడికి రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని,అంగన్వాడి, గ్రామపంచాయతీ, మధ్యాహ్న భోజన, ఐకెపి వివోఏ, వైద్య ఆరోగ్య రంగాలతో పాటు వివిధ స్కీములలో పనిచేస్తున్న స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి చట్టాలు అమలు చేయాలని అన్నారు. జీవో నెంబర్ ఐదుని సవరించాలి.మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని, పెండింగ్ లో ఉన్న వేతనాలు




తక్షణమే విడుదల చేయాలని, ఐకెపి వివోఏలకు కనీస వేతనాలు అమలు చేయాలని,వివిధ ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్స్ గా విధులు నిర్వహిస్తున్న వారికి వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ కే. సలీమా,ఎం.రజిని,కే.నిర్మల డి.జ్యోతి,సుగుణ,దేవేంద్ర రజిత, కనక లక్ష్మి, మంగీలాల్ ,కొమురయ్య శ్రావణ్,సుశీల,స్వరూప భాష మియా, సురేష్, ప్రకాష్, రాజేష్, వెంకన్న, పెంటయ్య, రాజశేఖర్, శ్రావణ్, బోజియా,వెంకన్న, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## రావుల భాస్కర రావు సేవలు అభినందనీయం

### ఘనంగా పదవీ విరమణ సభ నిర్వహించిన ఉపాధ్యాయులు

మంగపేట, జులై 10, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలోని రాజుపేట హైస్కూల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రావుల భాస్కర రావు సేవలు అభినందనీయం అని సొసైటీ చైర్మన్ తోట రమేష్ అన్నారు. బుధవారం రావుల భాస్కర్ రావు పదవీ విరమణ, అభినందన సభను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రావుల భాస్కర రావుకి బొకేలు అందించి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన చేసిన సేవలను అభినందించారు. నిరంతరం పాఠశాల కోసం విద్యార్థుల భవిష్యత్తు కోసం పాటుపడిన వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో ములుగు జిల్లా విద్య శాఖ కార్యాలయ ఏ ఎం ఓ కాటమల్లారెడ్డి సొసైటీ చైర్మన్ తోట రమేష్, పూర్వ విద్యార్థులు ఉండవల్లి రమేష్ , ఉండవల్లి అఖిల్, సుధీర్ , పి ఆర్ టి యు సంఘ నాయకులు యాకుబ్ రెడ్డి, చందా భద్రయ్య, గుండం పురుషోత్తం



, జాటోత్ సురేష్ నాయక్, ఆ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్, మరియు ఉపాధ్యాయులు పాయం వీరనారాయణ, బి ప్రవీణ్ కుమార్, గుండా రపు శ్రీనివాస్, అల్లం శ్రీనివాస్, కారం గణేష్, నాగ శివ ప్రసాద్, పోషన్న, రామారావు, మద్దిల నాగమణి, అనుమ పావని, డి పద్మ, వట్టి రాజలక్ష్మి, వీ సుజాత, ఎస్ జమున, టి ప్రమీల, రాసమల్ల సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# స్కీం వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలి



కన్నాయిగూడెం, జులై10(మేజర్ న్యూస్ సూర్య): స్కీమ్ వర్కర్లకు 14,15వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం కనీస వేతనం 26వేల రూపాయలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని సిఐటియు ఆల్ ఇండియా కమిటీ పిలుపుమేరకు ఆల్ ఇండియా డిమాండ్స్ డే కార్యక్రమంలో భాగంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది.అనంతరం తహసీల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి కావిరి సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేటీకరణ విధానాలు వేగంగా అమలు జరుపుతుందని, ఇప్పటికే 44 కార్మిక చట్టాలను రద్దుచేసి, నాలుగు లేబర్ కోడ్లను రూపొందించిందని అన్నారు. లేబర్ కోడ్ల వలన కార్మికుల కనీస వేతనాలు పడిపోతాయని కార్మికుల హక్కులు కాలరాయబడతాయని అన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు సూరమ్మ, పార్వతి, రాధమ్మ, ఆశాలు పాప, రమాదేవి, నాగమణి, గ్రామపంచాయితీకార్మికులు సమ్మయ్య, సురేష్, సుభాష్ చంద్రబోస్, భవన నిర్మాణ కార్మికులు రవీందర్, సదానందం, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.





## సమానపనికి సమాన వేతనం ఇవ్వాలి

### సీఐటీయూ మండల అధ్యక్షురాలు చినగారి రాణి

గీసుగొండ జులై 10 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలకు మండల తహసీల్దార్ రియాజుద్దీన్ కు ఆశా కార్యకర్తల సంఘము సీఐటీయూ మండల అధ్యక్ష,కార్యదర్శులు చినగారి రాణి, ఇసంపెల్లి వజ్ర, అరుణ మెమోరాండం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మికులందరికీ కనీస వేతనం 26వేలు నిర్ణయించాలని ,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు పరీక్షలు రద్దు చేయాలని జీవో నెంబర్ ఐదుని సవరించాలని ,మల్టీ పర్సన్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, బీడీ కార్మికులందరికీ ఎలాంటి షరతులు లేకుండా జీవన భృతి ఇవ్వాలని వారు పేర్కొన్నారు

## మల్టీ పర్పస్ విధానాన్నిరద్దుచేసి 51 జీవోను అమలు చేయాలి

### సిఐటియు మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు



నెల్లికుదురు జూలై10 మేజర్ న్యూస్(సూర్య): కేంద్ర ప్రభుత్వ రంగ శాఖలో పని చేస్తున్న కార్మికుల సమస్యలనువెంటనే పరిష్కరించాలనిసిఐటియు మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు అన్నారు.బుధవారం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల డిమాండ్స్ డేని నిర్వహించి ,స్థానిక విశ్రాంతి భవనం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకుకార్మికులుర్యాలీ తిసి తహసిల్దార్ కోడి చింతల రాజుకి పలుడిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరం కార్మికులతో కలిసిసైదులు మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలనునెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.అంగన్వాడి, గ్రామపంచాయతీ కార్మికులు,ఆశాలు, మధ్యాహ్న భోజన కార్మికులు,కేంద్ర ప్రభుత్వం రంగాలలోపనిచేస్తున్నకార్మికులకు ఇచ్చిన హామీలు ఔట్సోర్సింగ్ లోపనిచేస్తున్న కార్మికులకుఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు.కనీస వేతనం26,000 ఇవ్వాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణఆపాలని,సమాన పనికి సమాన వేతనం అందివ్వాలని వాళ్ళు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దారుకు అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి మండల అధ్యక్ష, కార్యదర్శిలు సరస్వతి,వీరలక్ష్మిగ్రామపంచాయతీ అధ్యక్ష కార్యదర్శులు ఎల్లయ్య, మారబోయిన శ్రీనివాస్,పాష,హెచ్ మధు,నరసయ్య, ఐకెపి,వివో ఏలు హనుమంతు, రాధిక,కవిత, మంజులతదితరులు పాల్గొన్నారు.



## కుడా చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీటీసీ భిక్షపతి

గీసుగొండ జులై 10 మేజర్ న్యూస్ (సూర్య ): కూడా చైర్మెన్ గా బాధ్యతలు స్వీకరించిన ఇనుగాల వెంకట్రామిరెడ్డి కి గీసుగొండ మండలం శాయంపేట హవేలీ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి కాయిత బిక్షపతి ,గోరె రాజు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి, శుభాకాంక్షలు తెలిపారు.రానున్న రోజుల్లో ఇనుగాల మరిన్ని పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు.

## విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలి

### ఎంఈఓ రమాదేవి




ఆత్మకూర్ జులై 10, సూర్య న్యూస్: విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని ఆత్మకూరు ఎంఈఓ రమాదేవి అన్నారు. మండల కేంద్రంలోని సెయింట్ థెరిసా పాఠశాలలో గ్రూప్ లీడర్ , గ్రూప్ ఇన్చార్జ్ ,కెప్టెన్, ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. చిన్ననాటి నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని తద్వారా రాబోయే తరానికి నేటి విద్యార్థులే అత్యుత్తమ నాయకత్వ లక్షణాలు కలిగి ఉండి సమాజానికి ఉత్తమమైన సేవలు అందించే వారవుతారని ఎంఈఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ జోయ్ వైస్ ప్రిన్సిపాల్ రోస్ మీ, కరస్పాండెంట్ లిస్ మేరీ , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలి

### సిఐటియు తొర్రూరు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్

### కార్మికుల కోరికల దినోత్సవం సందర్భంగా ఎమ్మార్వోకు వినతి

తొర్రూరు జూలై 10 మేజర్ న్యూస్ (సూర్య): నియంతత్వ బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల ను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు తొర్రూరు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం తొర్రూరు సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా మండల డిప్యూటీ తహసిల్దార్ నర్సయ్యకు వినతి పత్రం అందజేశారు. వినతి తీసుకున్న వెంటనే స్పందించిన డిప్యూటీ తహసిల్దార్ నరసయ్య మాట్లాడుతూ మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు మార్క సంబయ్యతో కలిసి జమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నింటిని ప్రైవేటు పరం చేస్తూ పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజల పైన అధిక భారం మోపుతూ ప్రజల నడ్డి విరుస్తుందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న నేషనల్ మానిటైజేషన్ పైపులైన్ ను రద్దు చేయాలని, బొగ్గు బ్లాక్లను వేల వేయడాన్ని నిలుపుదల చేసి.. సింగరేణికి నేరుగా నిధులు కేటాయించాలని.. అన్ని రంగాల కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలుగా




నిర్ణయించాలని... కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని... 73 షెడ్యూల్ పరిశ్రమల జీవోను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం, ఐకెపి, వివోఏ, వైద్య ఆరోగ్య రంగంతో పాటు వివిధ స్కీములలో పనిచేస్తున్న స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి చట్టాలను అమలు చేయాలని అన్నారు. అంతేకాకుండా మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి.. జిపి కార్మికులకు వేతనాలను పెంచాలని... మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అందిస్తున్నట్లుగా సమాన పనికి సమాన వేతనాన్ని అందించాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికులందరికీ హయ్యర్ పెన్షన్ చెల్లించాలని... కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి.. పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని అన్నారు. గత ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులందరికీ మోటార్ సైకిళ్ల అందజేస్తానని చెప్పి నేటికీ అందజేయలేదని... ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వమైన స్పందించి వెంటనే ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి మోటర్ సైకిల్ అందజేయాలని... నూతనంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 7 నెలలు దాటుతున్నప్పటికీ కార్మిక శాఖ మంత్రిని నియమించకుండా జాప్యం చేయడం వల్ల కార్మికులకు నష్టం వాటిల్లుతుందని వెంటనే కార్మిక శాఖ మంత్రిని ఏర్పాటు నియమిస్తే కార్మికులకు న్యాయం జరిగే విధంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు డొనుక దర్గయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వెంకన్న, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి పున్నం సారయ్య, మండల అధ్యక్షులు నిమ్మల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూ సేకరణలో బాధితులకు మానవీయ కోణంలో

# పరిశీలించి పరిహారంలో చెల్లించాలి

### ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి లతో కలసి సంబంధిత కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సమీక్ష




వరంగల్ టౌన్, జూలై 10, మేజర్ న్యూస్: రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణలో బాధితులకు చెల్లించే పరిహారం విషయంలో మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. బుధవారం హైద్రాబాద్ నుండి ఆయన రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎన్హెచ్ఎఐ ప్రాజెకట్స్ మెంబర్ అనిల్ చౌదరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి లతో కలసి రీజినల్ రింగ్ రోడ్డు, మంచిర్యాల, వరంగల్ ,ఖమ్మం, విజయవాడ కారిడార్ భూ సేకరణ పురోగతిపై భూ సేకరణ పురోగతి, ఎదురవుతున్న సమస్యలపై సంబందిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, డిఎఫ్ఓ అనుజ్ అగర్వాల్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ కృష్ణవేణి, పర్యవేక్షకులు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ శాశ్వతంగా భూములు కోల్పోవాల్సి వస్తున్నందున వారికి పరిహారం గరిష్ట స్థాయిలో ఉండే విధంగా చూడాలని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణంలో ఎదురవుతున్న వివిధ సమస్యలపై దృష్టి సారించి తక్షణం వాటిని పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెలాఖరులలోగా పూర్తి వివరాలతో పాటు ప్రతిపాదనలను అందజేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మంచిర్యాల , వరంగల్ ,ఖమ్మం , విజయవాడ కారిడార్ వరంగల్ జిల్లాలో 38.2 కిలోమీటర్ల మేర రహదారి వెళుతున్నదని, అందులో 160 హెక్టార్లకు భూ సేకరణ చేసి అవార్డులు పాస్ చేసి 168 లబ్ధిదారులకు రూ. 10.38 కోట్లు పరిహారం అందించి, భూ స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ధరల వ్యత్యాసం వల్ల మిగిలిన రైతులు భూమి ఇచ్చుటకు ముందుకు రావడం లేదని అన్నారు. ధరలు హెచ్చింపు విషయంలో మెగా టెక్స్టైల్ పార్క్ భూ సేకరణ, రైల్వేకు సంబంధించిన ధరలను పరిగణలోకి తీసుకొని ఇదివరకే పరకాల శాసనసభ్యులు, భారత జాతీయ రహదారుల సంస్థ (ఎన్ హెచ్ ఏ ఐ) అధికారులతో కలిసి రైతులతో చర్చించినట్లు తెలిపారు. పరకాల శాసనసభ్యులు, ఎన్ హెచ్ ఏ ఐ అధికారులతో కలిసి మరోమారు రైతులతో చర్చించి ఈనెల చివరిలోగా భూ సేకరణను పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ శివ పిల్లలకు పదోతరగతి వరకు ఉచిత విద్య

### గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ సుబ్బారావు



ఖానాపురం జులై 10,మేజర్ సూర్య న్యూస్ : ఖానాపూరం మండలం లోని ఖానాపూరం గ్రామానికి చెందిన మానేపల్లి శివ జనంసాక్షి రిపోర్టర్ ఆర్థిక పరిస్థితి వలన గత కొన్ని రోజుల క్రితం చనిపోయారు.వారు మున్నూరుకాపు కు చెందిన శివ (జనంసాక్షి ) జర్నలిస్ట్ కుటుంబానికి వారి పిల్లల చదుకునేందుకు ఇద్దరు పిల్లలకు పదో తరగతి వరకు ఉచిత విద్య అందిస్తానని హామీ ఇచ్చిన గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ సుబ్బారావు. ఈ కార్యక్రమంలో వారితో పాటు గీతాంజలి పాఠశాల ఉపాధ్యబృందం ఉన్నారు.

## విద్యార్థులకు ఉన్నతమైన విద్యతో పాటు

# నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్


### నవాబుపేట అంగన్వాడీ పాఠశాల, ప్రైమరీ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం తయారీని పరిశీలించిన కలెక్టర్

### మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని ఆదేశం

### జిల్లా పాఠశాలలో చేపడుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలించి వేగవంతం చేయాలని ఆదేశం



జనగామ అర్బన్, జూలై 10, మేజర్ న్యూస్: విద్యార్థులకు ఉన్నతమైన విద్యతో పాటు నాణ్యమైన పోష్టికహారాన్ని కూడా అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం లింగాల ఘనపూర్



మండలం నవాబుపేట గ్రామం లోని అంగన్వాడీ పాఠశాల, ప్రైమరీ పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాలల ను కలెక్టర్ సందర్శించారు. ముందుగా అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి విద్యార్థుల హాజరు పట్టిక ను, పిల్లల మేధాశక్తి ని పరిశీలించారు. పిల్లల ఎత్తు, బరువు ను ఎప్పటికప్పుడు ఆప్ లో నమోదు చేయాలని కలెక్టర్ అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు . వంటగది ని సందర్శించి చిన్నారులకు పౌష్టికాహారం కొరకు అందిస్తున్న ఆహార వస్తువులను స్వయంగా పరిశీలించి తనిఖీ చేశారు. ప్రైమరీ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో తెలుగు పద్యాలను చదివించారు. గణితానికి సంబంధించిన కొన్ని లెక్కలను వారిచే బోర్డు మీద వ్రాయించి మేధాశక్తి ని పరిశీలించారు. విద్యా బోధన లో వినూత్న పద్ధతులను పాటిస్తే పిల్లలు ఆసక్తి తో వింటారన్నారు. పిల్లలందరూ ప్రతిరోజు పాఠశాలకు వచ్చేలా టీచర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. నవాబుపేట హై స్కూల్ లలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించి వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,సీడీపీఓ రమాదేవి, అంగన్వాడి సూపవైజర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి



### హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య

హనుమకొండ సూర్య ప్రతినిధి, జూలై 10, మేజర్ న్యూస్: గ్రామీణ మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని వారికి కావలసిన ప్రోత్సహకాలు ప్రభుత్వం అందిస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మహిళా శక్తి పై డి ఆర్ డి ఏ, మెప్మా, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖల అధికారులతో మహిళా శక్తి పై ఏర్పాటు చేసిన సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న మహిళలకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ఈ సంవత్సరం 133 కోట్లు రూపాయలు ఖర్చుపెట్టి నట్లు తెలిపారు. త్వరలోనే మహిళలకు మీసేవ కేంద్రాలు, డైరీ ఫామ్ లు పెట్టిస్తామని మహిళా సంఘాల ద్వారా ఏకరూప దుస్తులు కుట్టించామని తెలిపారు. మహిళా సంఘాలకు ఏమేమి పథకాలు ఉన్నాయని వివరించారు. మీరు వ్యక్తిగతంగా కాకుండా సమిష్టిగా ఆలోచించి ఎక్కువ నిధులను పొంది మీ యొక్క యూనిట్లపై ఖర్చు పెట్టాలని సూచించారు. సమావేశం మీ మీ ఆలోచనలు వివరించడానికి ఏర్పాటు చేసినట్లు తెలిపారు,మండల స్థాయిలోని కమిటీల ద్వారా వారి అభిప్రాయాలను తెలియజేస్తే దానికి అనుగుణంగా జిల్లా స్థాయిలో చర్చించి అమలు చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. జనాభా ప్రాతిపదికన మీరు యూనిట్లు ఏర్పాటు చేస్తే అవి ప్రయోజనకరంగా ఉంటాయని తెలిపారు. మహిళా శక్తి పథకం ద్వారా 14 పథకాలు ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో మహిళా శక్తి కార్యక్రమాలు సమన్వయం చేయడానికి జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.మహిళా శక్తి కింద తయారు చేసే ఉత్పత్తులకు మంచి గుర్తింపు ఉండాలని అన్నారు. మీరు ఇచ్చిన టార్గెట్ ను చేరుకోవాలని, వారం రోజుల్లో యూనిట్లు ఎంపిక చేయాలని,యూనిట్లకు ఎంపికైన వారికి ట్రైనింగ్ ఇచ్చి వారిని సమర్థులుగా తయారు చేయాలని అన్నారు. కొత్త యూనిట్లు ఆగస్టు మొదటి వారంలో ప్రారంభించాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా,డి ఆర్ డి ఓ పి డి నాగ పద్మజ, ఎల్డియం శ్రీనివాస్, పశు సంవర్ధక శాఖ డిడి శ్రీనివాస్, మెప్మా అధికారి రజినీ రాణి, వ్యవసాయ శాఖ అధికారి దామోదర్ రెడ్డి మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

